సాక్షి బాపట్ల

ఆదివారం । 14 । జనవరి । 2024

I



గోదాదేవికి సారె

తాడేపల్లిరూరల్ : సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం భక్తులు గోదాదేవికి సారెను సమర్పించారు.



పర్యాటకుల సందడి

విజయపురి సౌత్: నాగార్జున కొండను శనివారం భారీగా పర్యాటకులు సందర్శించారు. లాంచీలలో వెళ్లి కొండలోని మ్యూజియం చూసి తన్మయం చెందారు.

ఆంజనేయుడికి నాగవల్లి పూజలు



ఫిరంగిపురం: మండల కేంద్రంలోని దక్షిణాముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అర్చకులు స్వామికి అభిషేకాలు నిర్వహించి, నాగవల్లి దళాలతో అష్టోత్తర, సహస్రనామ అర్చనలు చేశారు.

న్యూస్‌రీల్

లక్కీ డిప్ విజేత సుబ్బారెడ్డి



సత్తెనపల్లి: రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా సత్తెనపల్లిలో లక్కీ డిప్ నిర్వహించిన విషయం తెలిసిందే. లక్కీ డిప్‌లో మొదటి బహుమతి రూ. 16 లక్షలు విలువ చేసే డైమండ్ నెక్లెస్ విజయవాడకు చెందిన మోలగోళ్ల సుబ్బారెడ్డికి దక్కింది. ఆయనకు శనివారం వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహసంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, షేక్ మౌలాలి, కొణతం స్వాతి, దేవతి సుబ్బారావు, శిరిగిరి వెంకట్రావు, హైదరాబాద్ సుభాని పాల్గొన్నారు.

వైద్య కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా టీటీకే రెడ్డి



గుంటూరు మెడికల్ : గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ తేలుకుట్ల త్రిపురాంతకేశ్వరరెడ్డిని (టీటీకే రెడ్డి) నియమిస్తూ శనివారం వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఏసీ) కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ టీటీకే రెడ్డికి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా ప్రమోషన్ ఇచ్చి రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా ఉత్తర్వులు అందుకున్న డాక్టర్ టీటీకే రెడ్డికి గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్, వైద్య కళాశాల వైస్‌ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీధర్, డాక్టర్‌ప్రభాకర్, పలువురు కార్యాలయ ఉద్యోగులు, వైద్యులు అభినందనలు తెలిపారు.

బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ



గుంటూరు ఎడ్యుకేషన్ : గుంటూరు నగరంలోని హిందూ కళాశాలలో ఫిబ్రవరి 17,18వ తేదీల్లో నిర్వహిస్తున్న గుంటూరు జిల్లా బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని బాలోత్సవం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. శనివారం బ్రాడీపేటలోని యూటీఎఫ్ కార్యాలయంలో బాలోత్సవం బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యతో పాటు అభిరుచి, ఆసక్తి, సృజన, జ్ఞానతృష్ణను ప్రోత్సహించేందుకు తలపెట్టిన బాలోత్సవంలో పాల్గొనే విధంగా పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లలను పంపాలని సూచించారు. బాల్సోతవం కన్వీనర్లు డాక్టర్ ఎం. బోసుబాబు, కేవీఎస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 25 రకాల అంశాల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. బాల్సోతం ప్రధాన కార్యదర్శి బి. ప్రసాద్ మాట్లాడుతూ బాలోత్సవ పూర్తి వివరాలను పాఠశాలలకు పంపుతామని, పోటీల్లో పాల్గొనే ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, పాఠశాలలకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ బహుమతులు అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో చావా శ్రీనివాస్, టి. జాన్‌బాబు జి. వెంకట్రావు, పీవీ మల్లేశ్వర్, వెంకటరెడ్డి, కె. శ్రీదేవి, ఎస్ఎం సుభానీ, ఎం. ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

లోగిళ్లలో ఆనంద పరవళ్లు



పల్లె లోగిళ్లు పచ్చని మమకారాల మాధుర్యాల తేనెలవుతున్నాయి. పెనవేసుకున్న అనుబంధాలతో తుళ్లి పడుతున్నాయి. తెలుగు వారి పెద్ద పండగైన సంక్రాంతి సంబరాలు పల్లె గుమ్మంలో చక్కని సంతోషాల చిగురులవుతున్నాయి. నేటి వేకువ వేళ భోగి మంటల్లో చేదు జ్ఞాపకాలు కలిసిపోగా.. ఆకాశాన్ని తాకిన నిప్పురవ్వల్లో ఆనందాలు ఎగిసిపడుతున్నాయి. ఆకాశాన నక్షత్రాలు ముగ్గుల్లో చుక్కలుగా మారి అందమైన రంగవల్లులు కొలువు దీరగా.. పడుచుల పరికిణీలు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టాయి.

సంతోషాల క్రాంతి ... సంక్రాంతి

- తెలుగు ఇళ్లలో సంకాంత్రి సందళ్లు
- పండగకు స్వగ్రామాలకు తరలివచ్చిన కుటుంబాలు
- పల్లెకు వచ్చిన పచ్చని ఆత్మీయ కళ
- భోగి మంటలతో పండగ సంబరాలకు అంకురార్పణ

బాపట్ల అర్బన్: గంగిరెద్దుల విన్యాసాలు, ఘుమఘుమల పిండివంటలు, విదేశాల నుంచి ఎగిరివచ్చిన బిడ్డలతో ఊళ్లన్నీ ఆత్మీయత కోవెలలుగా మారాయి. ముచ్చటైన మూడు రోజుల సంక్రాంతి పండుగ సంబరాలకు ప్రజలు సిద్ధమయ్యారు.

భోగి పండ్లు.. వర్ధిల్లాలి నిండు నూరేళ్లు

ధనుస్సు నుంచి మకరరాశిలోకి సూర్యుడు ప్రవేశిస్తాడు గనుక మకర సంక్రాంతి అంటారు. పండగ మూడు రోజుల్లో తొలి అంకమైన భోగి నాడు మంటలతో స్వాగతం పలుకుతారు. చెరుకు గడలు, రేగి పండ్లతో పిల్లలకు తలస్నానాలు చేయిస్తారు. ఇందులో రేగి పండ్లు విష్ణువుకు ప్రీతికరం. దుష్ట శక్తులు, ఎవరి దృష్టి తమ పిల్లలపై పడకూడదని,



చిన్నారికి భోగిపండ్లు పోసి దీవిస్తున్న మహిళలు

ఆయుష్షు పెరగాలని ఇలా చేస్తారు. రేగి పండును సూర్యుని ప్రతీకగా చెబుతారు. అందులోని సీ–విటమిన్ తల వెంట్రుకలకు మేలు చేస్తుందన్న ఆరోగ్య రహస్యం కూడా ఉంది.

భూమాత సప్త వర్ణాలతో సింగారింపు

సంక్రాంతి అంటేనే రంగవల్లులు. నెల రోజులు ముందుగానే లోగిళ్లన్నీ సంక్రాంతి ముగ్గులతో సుందరంగా కనువిందు చేస్తాయి. మధ్య చుక్కను సూర్యుడిగా, చుట్టూ ఉన్న చుక్కలు గ్రహాలుగా



బొమ్మల కొలువు

భావించి ప్రపంచమంతా వాటిపైనే ఆధారపడి ఉందన్న వైజ్ఞానిక సత్యాన్ని చెబుతూ చుక్కల ముగ్గులను తీర్చిదిద్దుతారు. రంగవల్లులతో భూమాత సప్త వర్ణాలతో శోభిల్లుతుంది. ముగ్గులు వేయడంతో శారీరక వ్యాయామం చేసినట్లువుతుంది. జిల్లాలో పేడ దొరకడం కష్టంగా ఉన్నా పేడరంగు వాడి ముగ్గులు వేస్తారు. పేడలో వ్యాధి నిరోధక గుణం ఉండడంతో ఈ సీజన్‌లో చలి, చెమ్మలతో పెరిగే దోమలు, వాటి ద్వారా వచ్చే రోగాలు నయమవుతాయి గనుక ఇళ్ల ముందు ధనుర్మాసం నుంచి మకర సంక్రాంతి వరకు పేడతో కళ్లాపి చల్లుకుంటారు. పేడ ముద్దతో గొబ్బెమ్మను ఏర్పాటు చేసి గుమ్మడి లేదా బీర పువ్వును ఉంచుతారు. గొబ్బెమ్మను గౌరీమాతగా భావిస్తూ ఆ ఇంటి రక్షణ బాధ్యత ఆమెకు అప్పగించినట్లు భావిస్తారు.



డూడూ బసవన్నలు.. హరిదాసు కీర్తనలు



సంక్రాంతిలో వైష్ణవ ప్రధానమైన పూజలు ఎక్కువగా నిర్వహిస్తారు. అందుకే శ్రీ మహావిష్ణువు (హరి)ను స్తుతిస్తూ హరిదాసులు గానం చేస్తూ వైష్ణవ సంప్రదాయాన్ని ప్రాచుర్యంలోకి తెస్తుంటారు. సంక్రాంతి ప్రధానంగా వ్యవసాయ సంబంధమైన పండగ. అందుకే మూడో రోజు కనుమ పండగ సందర్భంగా గ్రామసీమల్లో తమకు పాడి పంటల విషయంలో ఎంతో సహకరించే ఎద్దులు, గోమాతలను అలంకరించి పూజలు చేసి కృతజ్ఞతలు చెల్లిస్తారు. ఎద్దులను నందీశ్వరునిగా, గోమాతను సకల దేవతల నిలయంగా భావిస్తారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ప్రధానమైనది గనుక పశువుల పండగను ఘనంగా నిర్వహిస్తారు. గ్రహాల్లో ప్రధానమైన సూర్యుడి ఆధారంగానే ఇతర గ్రహాల గమనం ఉంటుందని సైన్స్ చెబుతోంది. దాన్ని ఉదహరిస్తూ గాలిపటం దారాలను ఉపయోగించి పతంగులను ఎగురవేస్తారు. పాఠశాలలకు సెలవులు కావడంతో అందరూ జట్లుజట్లుగా మైదానాలకు వెళ్లి పతంగులు ఎగురవేస్తూ సరాదాగా గడుపుతారు.

పితృ తర్పణం.. సర్వపాప హరణం

మకర సంక్రాంతినాడు పితృతర్పణాలు సమర్పించడం సంప్రదాయంగా వస్తోంది. తమ ఉన్నతికి కారణమైన పితృ దేవతలను సంతృప్తి పరిచేందుకు పలు ప్రత్యేక పూజలు చేసి నూతన వస్త్రాలు, పిండి వంటలు సమర్పిస్తారు. జిల్లాలో ఈ సందర్భంగా పెద్దల పండుగను ఘనంగా నిర్వహిస్తారు.

భోగి మంటలతో అంకురార్పణ



సంక్రాంతికి తొలి పండగ భోగి. ఈ సమయంలో చలి ఎక్కువగా ఉంటుంది గనుక చలి మంటలు వేసుకుంటారు. ఈ సంవత్సరం చలి మరి తీవ్రంగా ఉండడంతో చలి మంటలు ముందే వెలిగాయి. సంవత్సరానికి ఒకసారి ఇంటిలోని పనికిరాని వస్తువులను బయట పడేసి ఆ చెత్త మిగతా వారికి ఇబ్బంది కలగకుండా భోగి పండుగ రోజు మంటల్లో వేస్తారు. దీంతో ఇల్లు శుభ్రమవుతుంది. జిల్లాలో పల్లె నుంచి నగరం వరకు, పసివారి నుంచి పండు ముసలి వారి వరకు భోగి మంటల చలి కాచుకుంటారు.



హరిలో రంగ హరి...

షాపింగ్ ... ఫుల్ స్వింగ్



చీరాలలోని ఓ వస్త్ర దుకాణంలో సందడి

- వస్త్ర వ్యాపారానికి సం'క్రాంతి'
- చీరాలలో జోరందుకున్న కొనుగోళ్లు
- వారం ముందుగానే ప్రజల షాపింగ్

చీరాల: తెలుగువారు జరుపుకునే పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి. భోగి మంటలు.. పిండివంటలు.. గంగిరెద్దుల నృత్యాలు.. హరిదాసుల సంకీర్తనలు.. ముంగిట అందమైన రంగవల్లులు.. కొత్త అల్లుళ్లతో ప్రతి ఇల్లూ సంక్రాంతి శోభను సంతరించుకుంటుంది. మరి.. అంతటి పెద్ద పండుగ సంక్రాంతికి నూతన వస్త్రాలు ధరించేందుకు వారం రోజులు ముందుగానే షాపింగ్ మొదలుపెట్టారు. పండుగ సమీపిస్తున్న కొద్దీ మార్కెట్ సందడి మొదలైంది. వస్త్ర, బంగారు దుకాణాల వద్ద రద్దీ ఎక్కువగా కనిపిస్తోంది.

చిన బొంబాయిగా పేరొందిన చీరాల

చీరాల పట్టణంలోని పలు వస్త్ర దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిపోయాయి. వారం రోజులు ముందుగానే కొనుగోళ్లు ప్రారంభించారు. పరిసర ప్రాంతాల వారు పెద్దసంఖ్యలో వస్త్ర కొనుగోళ్లకు వస్తుంటారు. వస్త్ర వ్యాపారానికి చిన బొంబాయిగా పేరొందిన చీరాలలో అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో లభిస్తాయి. మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్, కామధేను కాంప్లెక్స్, ఆర్ఆర్ రోడ్డులో పలు వస్త్ర దుకాణాలు ఉన్నాయి. నిత్యం పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా ప్రజలు వచ్చి కొనుగోళ్లు చేస్తుంటారు. రిటైల్, హోల్‌సేల్ దుకాణాలు ఎక్కువగా ఉండడంతో పండగ సీజన్లలో కొనుగోలుదారులతో నిత్యం మార్కెట్ కళకళలాడుతుంది. చీరాల ఎంజీసీ మార్కెట్‌లో మొత్తం 500 వరకు దుకాణాలున్నాయి. పండగ సీజన్లలో పాటు ఇతర రోజుల్లో ఏడాది రూ.9 కోట్ల దాకా వ్యాపారం జరుగుతుంది. పండగ సందర్భంగా ఆదివారాలు కూడా మార్కెట్‌ను తెరిచారు.

షాపింగ్ మాల్స్‌లో సందడి

పండగ సీజన్ వచ్చిందంటే షాపింగ్ మాల్స్‌లో సందడి మొదలవుతుంది. ప్రత్యేక ఆఫర్లు అందిస్తూ యజమానులు కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారు. చీరాలలో రవి షాపింగ్ మాల్, స్వాతి షాపింగ్ మాల్, నరేంద్ర శిల్క్స్, ఆకృతి షాపింగ్ మాల్స్, గుర్రం పెద్ద బ్బాయి షాపు, రమేష్ ఫ్యాషన్స్ వంటి మాల్స్‌లో పండగ సీజన్ వచ్చిందంటే సందడి ఎక్కువగా ఉంటుంది. కోరుకున్న మేరకు పలు రకాల వస్త్రాలు అందుబాటులో ఉండడంతో ఎక్కువ మంది వస్తుంటారు. బెస్త పాలెంలోని పలు వస్త్ర దుకాణాలలో కూడా పండగ కళ కనిపిస్తోంది. బొంబాయి, సూరత్ వంటి ప్రాంతాల్లో తయారైన వస్త్రాలు నేరుగా చీరాలకు రావడంతో కొంత మేరకు తక్కువ ధరలకే లభిస్తాయి. హ్యాండ్‌లూమ్స్ వస్త్రాలకు పెట్టింది పేరు చీరాల. చేనేత మగ్గాలపై తయారు చేసిన పలు వస్త్రాలు కూడా ఎక్కువ గిరాకీ ఉంటుంది. పండగ సీజన్‌లో బంగారం అమ్మకాలు కూడా జోరందుకున్నాయి. పలువురు ఆభరణాల్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. చీరాల ప్రాంతంలో వస్త్ర దుకాణాలతో పాటు బంగారం దుకాణాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. పండగ సెలవులు కారణంగా దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్ రద్దీగా మారింది. విజయవాడ, గుంటూరు, ఒంగోలు వెళ్లే బస్సులన్నీ ప్రయాణికులతో నిండిపోయాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సుల్ని నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.



ప్రయాణికులతో రద్దీగా ఉన్న బస్టాండ్

సౌత్ ఇండియా టీ-20 క్రికెట్ టోర్నీ ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న నియోజవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్

పర్చూరు (చినగంజాం): పర్చూరు మండంలోని నూతనపాడులో సౌత్ ఇండియా లెవెల్ క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జార్ఖండ్, కర్ణాటక, గోవా, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన 16 జట్లు పాల్గొననున్నాయి. పోటీల్ని శనివారం మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ ప్రారంభించారు. తొలి పోటీలో బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడనున్నాయి. ఈ సందర్భంగా ఆమంచి మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని తెలిపారు. టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ.1 లక్షగా నిర్ణయించినట్లు నిర్వాహకులు తులసి శివనాగేశ్వరరావు తెలిపారు.

మొదటి మ్యాచ్‌లో గెలిచిన బెంగళూరు

ఉదయం కరణం స్వామి రైటర్స్ (బెంగళూరు)–సిరి హాస్పిటల్స్ (ఒంగోలు) మధ్య జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు విజయం సాధించింది. మొదట టాస్ గెలిచి బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది. మ్యాచ్‌లో బెంగళూరు బ్యాటర్ శివకుమార్ 40 బంతుల్లో 93 పరుగులు సాధించాడు. అనంతరం బరిలో దిగిన ఒంగోలు తొమ్మిది వికెట్లు కోల్పోయి 110 పరుగులు మాత్రమే చేసింది. దీంతో బెంగళూరు 109 పరుగుల తేడాతో విజయం సాధించింది.

జగనన్న పాలన ప్రజారంజకం

'పల్లె పల్లె'కు కార్యక్రమంలో సమన్వయకర్త హనిమిరెడ్డి




వెలమవారిపాలెంలో పర్యటిస్తున్న హనిమిరెడ్డి

బల్లికురవ: సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెలమవారిపాలెం, కొత్తూరు గ్రామాల్లో 'పల్లెపల్లెకు హనిమిరెడ్డి' కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరిని హనిమిరెడ్డి పలకరించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలో మాట్లాడుతూ టీడీపీ, జనసేన ఎన్ని కుట్రలు పన్నినా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే జగనన్నను రెండోసారి సీఎంను చేయాలని ప్రజలు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. దేశ చరిత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక సీఎం ఆయనేనని పేర్కొన్నారు. జగనన్న తనకు అద్దంకి బాధ్యతలు అప్పగించి నెల రోజులే అయ్యిందని, అయినా ఐదు మండలా ప్రజలు కుటుంబ సభ్యుడిగా ఆప్యాయతతో ఆదరిస్తున్నారని చెప్పారు. ఇదే ఆదరణతో రాబోయే ఎన్నికల్లో తనను ఓటుతో ఆశీర్వదించాలని ప్రార్థించారు. అద్దంకి అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటుతో సేవలు అందిస్తారని తెలిపారు. రెండు గ్రామాల్లో ప్రజా సమస్యల్ని తెలుసుకున్నారు. వెలమవారిపాలెంలో యాదవుల ఇలవేల్పు నాగర్పమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు గ్రామాల్లో హనిమిరెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐ.వి. సుబ్బారెడ్డి, సర్పంచులు ఎస్. ప్రభుదాస్, హెచ్. అశ్విని, ఎంపీటీసీ సభ్యురాలు అంజమ్మబాయి, జేసీఎస్ అధ్యక్షుడు టి. నరేష్, వల్లాపల్లి, కొత్తూరు సొసైటీల అధ్యక్షులు మంచాల శ్రీనివాసరెడ్డి, మర్తాల వెంకారెడ్డి, స్థానిక నేతలు కట్టా సుధాకర్, మాదాల శివన్నారాయణ, ఎం. తిరుపతి దానయ్య, ఎం. చిరంజీవిరావు, వద్ది వెంకటేశ్వరరావు, బైలడుగు నాగేశ్వరరావు, కోటయ్య, గద్దల మరియదాసు, నూనె దేవదాసు, రమేష్, జక్రయ్య, బచ్చు వీరాంజనేయరెడ్డి, హెచ్. కిశోర్ పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల టౌన్: పంగ ముసుగులో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. తొలుత జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి జరుపుకునే సంక్రాంతి నూతన వెలుగులు, సంతోషాల్ని నింపాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ ముసుగులో కోడి పందేలు, గుండాట, జూదాలను నిషేధించినట్లు చెప్పారు. గతంలో కోడి పందేలు నిర్వహించిన, ఆడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గతంలో కోడి పందేలు నిర్వహించిన ప్రాంతాల్లో, అనుమానిత ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇప్పటికే ప్రభావిత గ్రామాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేశామని చెప్పారు.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

బాపట్ల జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08643-223500 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
వేమూరు	రూ. 615/-	పర్చూరు	రూ. 925/-
రేపల్లె	రూ. 595/-	అద్దంకి	రూ. 960/-
బాపట్ల	రూ. 930/-	చీరాల	రూ. 960/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 95536 92031

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

14-01-2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

క్లుప్తంగా

మార్చి 2, 3 తేదీలలో టైప్ రైటింగ్ పరీక్షలు

రేపల్లె రూరల్: స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ మంగళగిరివారిచే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న టైప్‌రైటింగ్ పరీక్షలు మార్చి 2, 3తేదీలలో నిర్వహించనున్నట్లు ఏపీ టైప్‌రైటింగ్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇనిస్టిట్యూట్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు సీవీ మోహనరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ మార్చి 2, 3తేదీలలో ఇంగ్లిష్, తెలుగు, హిందీ భాషలలో లోయర్, హయ్యర్ గ్రేడ్‌లలో టైప్‌రైటింగ్ పరీక్షలు, ఏడవ తరగతి పాస్ అయిన వారికి ఇంగ్లిష్‌లో జూనియర్ గ్రేడ్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 35 పరీక్ష కేంద్రాలలోను నిర్వహిస్తున్నారన్నారు. అదేవిధంగా తెలుగు షార్ట్ హ్యాండ్ లోయర్, హయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ పరీక్షలను మార్చి 9వ తేదీన, ఇంగ్లిష్ షార్ట్ హ్యాండ్ లోయర్, ఇంటర్మీడియట్, హయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ పరీక్షలను మార్చి 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 6 కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు పరీక్షల నోటిఫికేషన్ జారీ అయ్యిందన్నారు. విద్యార్థులు పరీక్షలకు సిద్ధంకావాలని సూచించారు.

నాట్కో క్యాన్సర్ సెంటర్ సేవలు అద్భుతం

గుంటూరు మెడికల్: నాట్కో క్యాన్సర్ సెంటర్ సేవలు అద్భుతం అని, వాటిని కొనసాగించాలని గుంటూరు మెడికల్ కాలేజీ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అధ్యక్షుడు(జింకానా), అమెరికాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వేములపల్లి లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరు జింకానా సమన్వయకర్త డాక్టర్ వెనిగండ్ల బాల భాస్కరరావుతో కలసి గుంటూరు జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ సెంటర్‌ను శనివారం పరిశీలించారు. క్యాన్సర్ రోగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్య పరికరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాట్కో ఫార్మా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివరావు, క్యాన్సర్ సెంటర్ సమన్వయకర్త యడ్లపాటి అశోక్‌కుమార్ పాల్గొని నాట్కో ట్రస్ట్ అందిస్తున్న సేవలు వివరించారు. క్యాన్సర్ సెంటర్ నిర్మాణ విధానం, సెంటర్‌ను నాట్కో ట్రస్ట్ నిర్వహిస్తున్న తీరు, కోట్లాది రూపాయల విలువైన మందులు రోగులకు ఉచితంగా అందజేస్తున్న నాట్కో ఫార్మా వితరణ గొప్పగా ఉన్నాయని డాక్టర్ లక్ష్మీప్రసాద్ ప్రశంసించారు. ప్రభుత్వ రంగంలో ఎన్నో సేవలు అందించిన నాట్కో అధినేత వి.సి.నన్నపనేని త్యాగం అభినందనీయమని పేర్కొన్నారు. తొలుత జీజీహెచ్‌లో నూతనంగా నిర్మిస్తున్న ఐసీయూను సందర్శించారు. అద్భుతంగా ఐసీయూ నిర్మాణం చేశారని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్‌ను అభినందించారు.

మచిలీపట్నం వైద్యకళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సుందరాచారి

గుంటూరు మెడికల్: మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ నాగార్జున కొండ వెంకట సుందరాచారిని నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం డాక్టర్ సుందరాచారి గుంటూరు జీజీహెచ్ న్యూరాలజీ వైద్య విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా డాక్టర్ సుందరాచారికి పదోన్నతి ఇచ్చి మచిలీపట్నం వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీ చేశారు. గుంటూరు వైద్య కళాశాలలో 1981లో ఎంబీబీఎస్ చదివి, అనంతరం న్యూరాలజీలో పీజీ చేసి 2001లో జీజీహెచ్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఆయన విధుల్లో చేరారు. అసోసియేట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్‌గా గుంటూరు జీజీహెచ్‌లో డాక్టర్ సుందరాచారి పదోన్నతులు పొంది పనిచేశారు.

ఉత్సాహంగా జాతీయస్థాయి క్రికెట్ పోటీలు

మ్యాచ్ విజేతలుగా శ్రీకాకుళం, చెన్నై



చెన్నై, విజయవాడ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్

జే.పంగులూరు: మండల పరిధిలోని కొండమంజులూరు గ్రామంలో సంక్రాతి సందర్భంగా కొండమంజులూరు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పానెం చిన హనిమిరెడ్డి సహకారంతో ఈ నెల 9వ తేదీ నుంచి జాతీయస్థాయి టీ–20 క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలను చూసేందుకు దూరప్రాంతాల నుంచి వందలాది మంది క్రీడాభిమానులు వస్తున్నారు. శనివారం జరిగిన మ్యాచ్‌లు ఉత్కంఠ భరితంగా జరిగాయి.

- ఉదయం చిక్కోలు చీతాస్ (శ్రీకాకుళం), ఎస్‌ఎస్‌ఎంటీ లెవెన్ (తిరువళ్లూరు) మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీకాకుళం జట్టు మొదటి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 183 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్ చేసిన తిరువళ్లూరు జట్టు 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 148 పరుగులు మాత్రమే చేసింది. దీంతో శ్రీకాకుళం జట్టు 34 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్‌లో శ్రీకాకుళం ఆటగాడు ధీరజ్‌బాబు 58 పరుగులు చేశాడు. తిరువళ్లూరు జట్టు ఆటగాడు గోకుల్ జేమ్స్ 46 బంతుల్లో 74 చేసినా జట్టును గెలిపించుకోలేకపోయాడు.
- మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో ఎంఆర్‌సీసీ (చెన్నై), మెగా లెవెన్ (విజయవాడ) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈమ్యాచ్‌లో మొదట చెన్నై టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 18 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన విజయవాడ 130 పరుగులకే ఆలౌట్ అయ్యింది. దీంతో 30 పరుగుల తేడాతో చెన్నై విజయం సాధించింది. చెన్నై జట్టుకు చెందిన సెల్వ కుమార్ 4 ఓవర్లు వేసి 3 వికెట్లు తీసి 22 పరుగులు ఇచ్చి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌కి ఎంపికయ్యాడు.

నేటి మ్యాచ్‌ల వివరాలు..

ఉదయం కేరళ, శ్రీకాకుళం జట్ల మధ్య, మధ్యాహ్నం ఎంఆర్‌సీసీ చెన్నై, కామారెడ్డి జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుందని క్లబ్ చైర్మన్ కరణం స్వామి తెలిపారు.

రసవత్తరంగా నాటిక పోటీలు



నిశబ్ధమా నీ ఖరీదెంత.. నాటికలోని ఓ సన్నివేశం

యద్దనపూడి: మరికొంత వినోదం, సందేశం ఒక వైపు, జీవిత సారాంశం మరోవైపు కలగలిపి మండలంలోని అనంతవరంలో జరుగుతున్న ద్వితీయ ఎన్టీఆర్ కళాపరిషత్ నాటిక పోటీలు రసవత్తంగా సాగుతున్నాయి. ప్రతినాటిక పోటాపోటీగా ప్రేక్షకులను రజింపజేశాయి. మూడో రోజు సభాధ్యక్షుడిగా పెదవల్లి శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా కొలికపూడి శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా ఆరెకట్ల ప్రసాద్, సన్మాన గ్రహీత పాపరాజు రాధాకృష్ణ పాల్గొని నాటిక పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు, మద్దినేని జయరామకృష్ణ, పోపూరి హనుమంతురావు, శివసుబ్బారావు, కొరటాల వంశీకృష్ణ, పెదవల్లి వెంకటేశ్వర్లు, ఆచంట సుబ్బారావు పాల్గొన్నారు.

ఆద్యంతం ఆకట్టుకున్న నాటికలు..

మొదటి నాటిక తెలుగు కళాసమితి విశాఖపట్నం వారి 'నిశబ్ధమా నీ ఖరీదెంత?' సమాజంలో అత్యధిక హత్యలు, అక్రమ సంబంధాల వల్ల జరుగుతున్నాయని వివరించిన తీరు ప్రేక్షకులను ఆలోచింపజేసింది. రెండో నాటికగా ఉషోదయ కళానికేతన్ కట్టపాడు వారి 'ప్రక్షాళన' ప్రదర్శితమైంది. మహిళలు, బాలికల మాన ప్రాణాలు బలిగొంటున్న కలుపు మొక్కల్ని ఏరి పారవేసి సమాజాన్ని ప్రక్షాళన చేయాలనే సందేశమిచ్చిన ఈ నాటిక మహిళా ప్రేక్షకులను ఆకట్టుకుంది. మూడో నాటికగా సుకృతి క్రియేషన్స్ చిలకలూరిపేట వారి 'మిణుగురు వెలుగులు' మంచి సందేశం ఇచ్చింది. ప్రేమకు, ఆకర్షణకు తేడా తెలుసుకోలేని ఈనాటి యువతరం ఒకరని ఒకరు అర్థం చేసుకోలేని మేధస్సు క్షణికావేశాలకు తప్ప ఎందుకు పనికిరాకుండా జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, చీకట్లో క్షణక్షణం వెలుగుతూ ఆరిపోయే మిణుగురు వెలుగులు కాకూడదు ప్రేమంటే అనే సందేశం ప్రేక్షకులను కంటతడి పెట్టించింది.

భారీ దొంగతనం కేసులను ఛేదించిన పోలీసులు

- 25 కేసుల్లో రూ.80లక్షలు విలువైన సొత్తు స్వాధీనం
- 13మంది నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- కేసుల వివరాలు వెల్లడించిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- ప్రధాన నిందితుడిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని వెల్లడి



నిందితుల నుంచి రికవరీ చేసిన బంగారం, వెండి వస్తువులు పరిశీలిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

దాచేపల్లి: పలు దొంగతనాల కేసుల్లో నిందితులను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. 25 కేసుల్లో 13మంది నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.80లక్షలు విలువ చేసే బంగారం, వెండి, ద్విచక్ర వాహనాలు, కార్లను స్వాధీనం చేసుకున్నారు. దాచేపల్లి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి కేసుల వివరాలు వెల్లడించారు. రెంటచింతల మండలం గోలి గ్రామానికి చెందిన పొన్నూరి చిన్న సత్యానందం 14 ఏళ్ల కిందట అత్యాచారం, హత్య కేసులో నిందితుడిగా జైలు శిక్ష అనుభవించాడు. ఆ సమయంలో జైలులో కొంతమంది నేరస్తులతో స్నేహం చేశాడు. జైలు నుంచి వచ్చిన తరువాత 11మంది పాత నేరస్తులతో కలిసి దొంగతనాలు చేయటం ప్రారంభించాడు. రెండు కార్లు కొనుగోలు చేసి 11మంది పాత నేరస్తులను టీంలుగా ఏర్పాటు చేసి పగలు రెక్కీ నిర్వహించి తాళం వేసిన ఇళ్లను గుర్తించేవారు. మొత్తం 25 చోట్ల దొంగతనాలకు పాల్పడ్డారు. జిల్లా ఎస్పీ వై. రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు వరుస దొంగతనాలపై పోలీసులు కేసు నమోదు చేసి క్రైం అడిషనల్ ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్ పర్యవేక్షణలో గురజాల డీఎస్పీ ఎ.పల్లంరాజు, సీఐ ఎ.సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఎస్ఐలు దాసరి శివనాగరాజు, జీ.సంధ్యారాణి, షేక్ సమీర్‌బాషా దర్యాప్తు చేపట్టారు. దొంగతనాల కేసుల్లో పోలీసులకు లభించిన ఆధారాలతో దర్యాప్తు చేసి పొన్నూరి చిన్న సత్యానందంని ప్రధాన నిందితుడిగా గుర్తించారు. చిన్న సత్యానందంను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనాలు చేసినట్లు అంగీకరించాడు. చిన్న సత్యానందంతోపాటుగా దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్తులు షేక్ ఇమాంసా, షేక్ జానీబాషా, రుద్రాల సురేష్, ఎక్కలూరి నరేష్, మహంకాళి గణేష్, షేక్ బుడేసాహెబ్, షేక్ నాగుర్‌వలి, మిరియాల శ్రీకాంత్, షేక్ అబ్దుల్ సుకుర్‌లను గురజాల, జూలకల్లు, దాచేపల్లి గ్రామాల్లో మధ్యవర్తుల సమక్షంలో పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.50లక్షలు విలువ చేసే 850 గ్రాముల బంగారం, రూ.1.50లక్షలు విలువ చేసే 2.5 కేజీల వెండి, రూ.20లక్షలు విలువ చేసే నాలుగు కార్లు, రూ.8.5లక్షలు విలువ చేసే ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. చిన్న సత్యానందం టీంపై నమోదైన కేసుల్లో 18 కేసులు పల్నాడు జిల్లా పరిధిలో ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రధాన నిందితుడు చిన్న సత్యానందంపై పీడీయాక్ట్ నమోదు చేస్తామని ఎస్పీ చెప్పారు. మరో కేసులో ద్విచక్రవాహనాల దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్తులైన గురజాలకి చెందిన చలువాది సైదారావు, సన్నెబోయిన శ్రీకాంత్, గాజుల నారాయణను నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద అరెస్ట్ చేసి 12 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనం కేసుల్లో సమర్థవంతంగా పనిచేసిన సీఐ సురేంద్రబాబు, ఎస్ఐలు దాసరి శివనాగరాజు, షేక్ సమీర్‌బాషా, జీ.సంధ్యారాణి, కానిస్టేబుల్స్‌కి ఎస్పీ రవిశంకర్‌రెడ్డి రివార్డులు అందజేశారు. సమావేశంలో గురజాల డీఎస్పీ ఎ. పల్లంరాజు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీకి కాలం చెల్లింది

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త హనిమిరెడ్డి
- టీడీపీ నుంచి 200 వడియరాజుల కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వడియరాజుల కుటుంబాలవారు

సంతమాగులూరు (అద్దంకి): టీడీపీకి రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో కాలం చెల్లిందని వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి పేర్కొన్నారు. ఆయన సమక్షంలో మండలంలోని కొప్పరం గ్రామంలో టీడీపీకి చెందిన 200 వడియరాజుల కుటుంబాలు కోటేశ్వరరావు, నాగరాజు, అంకమ్మరావు ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి నియోజకవర్గ సమన్వయకర్త కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ పాలన, అంతకు ముందు పాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి విధానాలకు ప్రజలంతా ఆకర్షితులయ్యారని చెప్పారు. దానిలో భాగంగా టీడీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు వైఎస్సార్ సీపీలోకి చేరేందుకు క్యూ కట్టారన్నారు. దానికి మండలంలోని కొప్పరం గ్రామమే ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. ఇన్ని కుటుంబాలు ఒక్కసారిగా వైఎస్సార్ సీపీలోకి చేరాయంటే టీడీపీని ప్రజలు ఎంతగా వ్యతిరేకిస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న కొద్ది టీడీపీ పూర్తిగా ఖాళీ అయిపోయి చంద్రబాబు, ఆయన తనయుడు మాత్రమే మిగిలే రోజులు చూడబోతున్నామన్నారు. వైఎస్సార్ సీపీ రాబోయే ఎన్నికల్లో 175కి 175 స్థానాలు గెలవబోతోందన్నారు. అందులో అత్యంత మెజారిటీతో గెలిచే నియోజకవర్గాల్లో అద్దంకి కూడా ఒకటన్నారు. పార్టీ మండల కన్వీనర్ చింతా రామారావు, ఓరుగంటి కోటిరెడ్డి, బొల్లినేని రామకృష్ణ, వూట్ల నాగేశ్వరరావు, మండల ఇన్‌చార్జి కైపు మహేశ్ రెడ్డి, వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఎడ్ల పూటీ లాగుడు పోటీలు

కొల్లిపర: సంక్రాంతి పురస్కరించుకుని కొల్లిపర మండలంలోని చెంచల రామిరెడ్డి ఇటుక బట్టిలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు జాతి ఎడ్ల పూటీ లాగుడు బల ప్రదర్శన పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు చెందిన రైతులు, స్థానిక రైతులు తమ ఎడ్లను పోటీలకు తీసుకువస్తున్నారన్నారు. పోటీల్లో జూనియర్స్ విభాగంలో 150 కేజీలు, న్యూ జూనియర్స్ విభాగంలో 100 కేజీలు, లోకల్స్ విభాగంలో 50 కేజీలు లాగుడు పోటీలు నిర్వహిస్తామన్నారు.ఒక్కొక్క విభాగానికి 6 బహుమతులు ఉంటాయని, జూనియర్స్ విభాగంలో రూ.30 వేల నుంచి రూ.8 వేల వరకు, న్యూ జూనియర్స్ విభాగంలో రూ.25వేల నుంచి రూ.8 వేల వరకు, లోకల్స్ విభాగంలో రూ.20 వేల నుంచి రూ.6వేల వరకు బహుమతులు అందజేస్తామన్నారు.ఈ నెల 15వ తేదీ వరకు ఈ పోటీలు కొనసాగుతాయని వివరించారు.

టీ-20 క్రికెట్ టోర్నీలో చెన్నై జట్ల హవా

శ్రీసీసీ చెన్నై, జీఎస్టీ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ జట్ల విజయం



శ్రీసీసీ చెన్నై–వైట్‌ఫీల్డ్ అకాడమీ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్ జరుగుతున్న దృశ్యం

మేదరమెట్ల: సంక్రాంతి సందర్భంగా రావినూతల గ్రామంలో రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 30వ అంతర్‌రాష్ట్ర టీ–20 క్రికెట్ భ్రమర సంక్రాంతి కప్ 2024 పోటీల్లో భాగంగా శనివారం జరిగిన రెండు మ్యాచ్‌లలో చెన్నైకి చెందిన జట్లు విజయం సాధించాయి. ఉదయం జరిగిన మొదటి మ్యాచ్ వైట్‌ఫీల్డ్ క్రికెట్ అకాడమీ (బెంగళూరు)– శ్రీసీసీ (చెన్నై) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన చెన్నై జట్టు ప్రత్యర్థి జట్టును బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. బెంగళూరు 19.2 ఓవర్లలో 115 పరుగులు మాత్రమే చేసి అన్ని వికెట్లను చేజార్చుకుంది. జట్టులో వెంకటేష్ 38 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 53 పరుగులు చేశాడు. చెన్నై బౌలర్లలో ప్రవీణ్, పవిత్రం చెరి రెండు వికెట్లు తీశారు. అనంతరం 116 పరుగులు విజయలక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన చెన్నై జట్టు కేవలం 13.4 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయ లక్ష్యాన్ని చేరుకున్నారు. జట్టులో తరుణ్ 51, అభి 44 పరుగులు చేసి జట్టును విజయతీరానికి చేర్చారు. దీంతో ఎనిమిది వికెట్ల తేడాతో ఎస్‌సీసీ చెన్నై జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్ ఆర్‌వైసీసీ లెవెన్ (హైదరాబాద్)–జీఎస్టీ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ (చెన్నై) జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన హైదరాబాద్ బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 130 పరుగులు మాత్రమే చేయగలిగింది. జట్టులో విక్రాంత్ 36 పరుగులు చేశాడు. చెన్నై జట్టు బౌలర్ హర్ష రెండు వికెట్లు తీశాడు. 131 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన జీఎస్టీ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ చెన్నై జట్టు బ్యాటింగ్ ఆరంభించిన రెండో ఓవర్‌లోనే తన మొదటి వికెట్‌ను చేజార్చుకుంది. అక్కడ నుంచి బ్యాటింగ్ చేసిన సుధాన్ (51) గంగా శ్రీధర్ రాజ్ (47) పరుగులతో రెండో వికెట్టుకు 100 పరుగుల భాగస్వామ్యాన్ని జట్టుకు అందించారు. కేవలం 15.3 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని సాధించారు. దీంతో 7 వికెట్ల తేడాతో జీసీఈ జట్టు విజయం సాధించింది. ఈమ్యాచ్‌లకు అంపైర్లుగా వరప్రసాద్, శ్రీనివాస్, వ్యాఖ్యాతగా సాయిరాజ్ వ్యవహరించారు.



చెన్నై బ్యాట్స్‌మెన్ శ్రీధర్‌రాజ్ (47)

నేడు జరిగే మ్యాచ్‌ల వివరాలు..

ఉదయం థండర్ బోల్ట్స్ (తిరుపతి)–శ్రీసీసీ (చెన్నై) జట్ల మధ్య, మధ్యాహ్నం ప్రసాద్ జీ స్పోర్ట్స్ లెవెన్ (హైదరాబాద్)–జీఎస్టీ అండ్ ఎక్సైజ్ (చెన్నై) జట్ల మధ్య జరుగుతుందని, ఈ పోటీల్లో గెలుపొందిన రెండు జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు.

టీడీపీ సర్పంచ్‌కు రెండో షోకాజ్ నోటీసు

- కారంచేడు పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు
- నోటీసు జారీ చేసిన డీపీఓ

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు మేజర్ పంచాయతీలో టీడీపీ గ్రామ సర్పంచ్‌కు డీపీఓ రెండో సారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వివరాలు పరిశీలిస్తే కారంచేడు గ్రామానికి చెందిన సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రూ.78.49 లక్షల నిధులు సర్పంచ్ సహకారంతో దుర్వినియోగం అయ్యాయి. ఈక్రమంలో కారంచేడు ప్రజలు అనేకమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. కారంచేడు 7వ వార్డు టీడీపీ సభ్యురాలు పి.ఆదిలక్ష్మి 2023 నవంబర్ 20వ తేదీన కారంచేడులో కలెక్టర్ నిర్వహించిన స్పందనలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. దీనిపై డీఎల్‌పీఓ తమ సిబ్బందితో కలసి పంచాయతీలో రెండుసార్లు విచారణ చేపట్టారు. దీనిపై డీపీఓ రాంబాబు కారంచేడుకు చెందిన టీడీపీ గ్రామ సర్పంచ్ బాలిగ శివపార్వతికి గత నెల 28వ తేదీన ఒక షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని, మళ్లీ 2024 జనవరి 12వ తేదీన మరో నోటీసును జారీ చేశారు. ఈనెల 20వ తేదీలోపుపై నిధుల దుర్వినియోగంపై తమకు సమాచారం ఇవ్వాలని నోటీసులో కోరారు. సర్పంచ్ భర్త, ఆమె బంధువుల బ్యాంక్ ఖాతాలకు పైనిధులు జమయ్యాయని నివేదిక తెలిపింది.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

COACHING

- లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ EAPCET-2024 (AP & TS) అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. ఇంటర్ ట్యూషన్స్ చెప్పబడును. సంప్ర॥ శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

REAL ESTATE

- గుంటూరులో కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఫ్లాట్లు అమ్మదలచినా, కొనదలచినా సంప్రదించగలరు. 6281494079
- గుంటూరు ACME స్కూల్ దగ్గర 122చ॥గ॥ల ఫుల్ ఫినిష్డ్ ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకమునకు కలవు. లోను సదుపాయం కలదు. 7396704509, 7989688751
- సంక్రాంతి శుభాకాంక్షలు: గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ అ/కొ. సం: 9848986831. మీ మన్నెం లతీష్ గౌడ్
- వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గొర్లవారిపాలెంలో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన లేక్ వ్యూతో సుందరమైన CRDA అప్రూవల్ ప్లాట్స్ కలవు. 80% బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 9193819999

FLAT FOR SALE

- 1116 Sft, వెస్ట్ ఫేస్, 2BHK ఫ్లాట్, అవంతిక రెసిడెన్సీ, అన్ని ఆధునిక వసతులతో 100% వాస్తు, తుర్కపాలెం రోడ్ 45 లక్షలు, D-Mart దగ్గర. 9014025368
- 1000 Sft, తూర్పు ఫేసింగ్, 2BHK ఫ్లాట్, పల్లవి సుధ హైట్స్, అన్ని ఆధునిక వసతులతో 100% వాస్తు. సాక్షిప్రెస్ దగ్గర అంకిరెడ్డిపాలెం 25 లక్షలు. 93988 51603
- గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డు భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యుపై 3BHK-2400Sft, 2BHK-1150Sft ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం. 8490960449
- 10సం॥ల రెంటల్ అగ్రిమెంట్ ఫ్లాట్స్ 2BHK & 3BHK ఫ్లాట్స్ కలవు. 80% బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. IRR ఫేస్-1, అమరావతి టిఫిన్స్ దగ్గర, గుంటూరు. 9701486824
- గుంటూరు సిటీ, పండరీపురం, 5వ లైను, తులసి మేఫెయిర్ అపార్ట్‌మెంట్‌లో 1120 & 1230 Sft, 2 BHK East & West ఫేసింగ్, ఫుల్లీ ఫినిష్డ్ ప్రీమియం ఫ్లాట్స్ బుకింగ్స్ కలదు. 8328419438, 9393937179
- సొంత ఇంటి కల నిజం కావటానికి, అందరికీ నచ్చిన ప్రైమ్‌లొకేషన్ అమరావతిరోడ్డు, అగ్రికల్చర్ యూనివర్శిటీ దగ్గర, లగ్జరీ విల్లా ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం. గడి, బడి, రడి మా ప్రత్యేకం. 9390037605

HOUSE FOR SALE

- గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ నామ్స్ ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ఫేస్ ప్రీమియం డూప్లెక్ విల్లాస్ అమ్మకానికి కలవు. 9848587654, 9393937179
- అమరావతి రోడ్డులో వెంకటనిరసనగర్ నందు గవర్నమెంట్ ధర 38లక్షలు కలిగిన సింగిల్ బెడ్‌రూమ్ హౌస్ కేవలం 23లక్షలకే అమ్మబడును. 9440828889, 9440828889

OLD BUILDING

- పాత బిల్డింగ్‌లు, పెంకుటిళ్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

LAND FOR SALE

- బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం) మేదరమెట్ల దగ్గర, దైవాలరావూరుగ్రామంలో 8 & 7 ఎకరాల వ్యవసాయ భూమి (Agriland) అమ్మబడును. 99891 57441, 99088 62323
- ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు, టాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్: 9944131155

PLOT FOR SALE

- గుంటూరు మున్సిపాలిటీ పరిధిలోని 160 గజముల నివాస గృహముకు మధ్య స్థలము తూర్పు దిక్కు మరియు తాగునీరు, కరెంట్ సౌకర్యముతో అతి తక్కువ ధరకు అమ్మబడును. 9493180043
- గుంటూరు శివారు వల్లపాడు నుండి చిలకలూరిపేట NH-16 హైవేకి వెళ్ళే బైపాస్ రోడ్డులో (అంకిరెడ్డిపాలెం పంచాయతీ) 30సెంట్లు పంట పొలము అమ్మకము నకు కలదు. 9390011971, 9396242802
- గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్‌లో సెకండ్ ఫేస్ శ్రీరామ్ నగర్, 10వ లైన్‌లో తూర్పు ఫేస్ కలిగిన 400 గజాలు(44×82) స్థలము అమ్మబడును. సంప్ర॥ 6305874799
- సెంటు "లక్షా అరవై వేలు" మాత్రమే. 316చ.గ నార్త్ & ఈస్ట్ కార్నర్ ఫ్లాట్. 60అ.లరోడ్డు EMI సౌకర్యం కలదు. 3సం॥లలో మీ పెట్టుబడి రెట్టింపు. రఫీ. చిలకలూరిపేట. 9573625599
- బాపట్ల 140 ఎ॥ లీవ్ రిసార్ట్స్ వెంచర్ గజం 12 వేలు, గుంటూరు 5వేలు నుండి, రాజ 12 వేలు, కంతేరు 7 వేలు, తాడికొండ 8 వేలు, HYD 8 వేలు నుండి, మేదరమెట్ల 160 ఎ॥ మెగా గేటెడ్ గజం 6 వేలు 93904 51999

LEASE/ SALE

- 1.25 ఎకరాల భూమి లాంగ్ లీజుకు ఇవ్వబడును, ముండ్లమూరు నుండి పసుపుగల్లు మెయిన్ రోడ్డు పక్కన, బోర్ వాటర్, ఫెన్సింగ్ సౌకర్యం కలదు. ఫోన్: 8790148276.
- తెనాలి, బుర్రిపాలెం రోడ్‌లో గుప్తాకాలేజి వద్ద 1 ఎకరం విస్తీర్ణంలో నెలకొల్పబడిన మనో ప్రకాష్ మానసిక చికాత్సాలయం మొత్తంగా / విడివిడిగా అమ్మకం/ అద్దెకు. 9440220551, 8500514024

TOLET

- హాస్టల్స్ కొరకు గుంటూరులోని బ్రాడీపేట, లక్ష్మీపురం గార్డెన్స్ నందు హాస్టల్స్ ఇప్పించబడును. తీసుకొనబడును. Ph: 8885133399, 8686556126
- కమర్షియల్ అద్దెకు:గుంటూరు కొత్తపేటలో బోసు బొమ్మ సెంటర్‌లో 900 Sft గ్రౌండ్‌ఫ్లోర్ బిల్డింగ్ క్లినిక్‌లకు, మెడికల్ స్టోర్స్, ల్యాబ్‌కు, డయాగ్నొస్టిక్ సెంటర్‌కు, సర్జికల్ షాప్స్‌కు సంప్ర: 92464 80440

TOLET COMMERCIAL

- పొన్నూరులోని Kotak Mahindra కింద గల సెల్లార్‌లో అన్ని వసతులతో కూడిన Tea-Bar Cafe లీజుకి ఇవ్వబడును. 9866578884, 9177992284
- గుంటూరు సిటీ, పాతగుంటూరులోని ఆంజనేయ స్వామిగుడిప్రక్కన 250 Sq.Yd (2000Sq.ft) కమర్షియల్‌స్పేస్ పార్కింగ్‌తో లీజుకు (or) అద్దెకు కలదు బ్యాంక్స్,ఆఫీసులకుప్రాధాన్యత 7569767877

SERVICES

ASTROLOGY

- ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు ❖ ఆన్‌లైన్‌లో నేర్పబడును. అడ్మిషన్లు జరుగుచున్నవి. Cont : J. శ్రీనివాస్, 99666 66659, www.icasindia.org

BUSINESS OFFER

- 18-28 సం॥ల యువతీ యువకులకు RS 49 K స్వల్ప పెట్టుబడితోకల్‌ప్రాంఛైజ్‌తో పర్మినెంట్‌బిజినెస్ ఆదాయం. మల్టీ సర్వీసెస్+ట్రైనింగ్+లైఫ్ సపోర్ట్@15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603
- Private Funding & Investment College, School, Hospital & Commercial Property's Running businesses only Zero% Upfront Charges Ph: 7842519311
- ట్రేడింగ్ సెక్టార్‌లో పెట్టుబడి పెట్టండి వారం వారం మంచి ఆదాయం పొందండి లేదా ట్రేడింగ్ నేర్చుకోండి మంచి ఆదాయం సంపాదించుకోండి. 9398072799

BOREWELLS

- విజయబోర్‌వెల్స్:4-1/2;6-1/2;7"& 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర: హరిహరమహల్ ఎదురుగా: L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

FOR SALE

- హోటల్ నందు ఎక్సాస్ట్ సిస్టమ్ & ఫ్రెష్ ఎయిర్ సిస్టమ్ అమ్మకానికి కలదు. ఓపెన్ కేఫ్ రెస్టారెంట్ 13/2 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 8464010865

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (3 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

WANTED

- సెక్యూరిటీ గార్డులు, వార్డు బాయ్స్, ఆయాలు, గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డు లోని హాస్పిటల్‌లో పనిచేయుటకు కావలెను. మంచిజీతం 9030330666
- ఫుడ్ ఇండస్ట్రీలో పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. వ:స్త్రీ-18-45సం॥, పు:18-25సం॥, జీ:7000, T:9AM-7PM కొత్తపేట, గుంటూరు 7396440110
- యద్దనపూడి,తిమ్మాపురం హైవే ప్రక్కన ఉన్న భారత్ పెట్రోల్‌బంక్ నందు పనిచేయుటకు మేనేజర్స్ / సూపర్‌వైజర్స్ & పంప్ బాయ్స్ /గర్ల్స్ అర్జెంటుగా కావలెను 8985033198
- గుంటూరులోని రెడ్‌క్రాస్ సంస్థ నందు పనిచేయుటకు B.Com అర్హత కలిగి Tally అనుభవం ఉన్న అకౌంట్స్ అసిస్టెంట్ (ఫ్రెషర్స్) మరియు షార్ట్‌హ్యాండ్ తెలిసి కంప్యూటర్ అనుభవం ఉన్న ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. సంప్ర: 9848221393, మెయిల్ redcrossguntur@gmail.com
- గుంటూరు - చిలకలూరిపేట NH-16, కాటూరి మెడికల్ కాలేజి దగ్గర, చినకొండ్రుపాడు నందు గల ప్రముఖ టుబాకో త్రెషింగ్ ఫ్యాక్టరీ నందు పర్మినెంట్ ఉద్యోగస్తులుగా పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగం: ప్రొడక్షన్ కెమిస్ట్. అర్హత: B.Sc.,/M.Sc., అనుభవం:పొగాకులో కెమిస్ట్రీని ఆటో ఎనలైజర్ ద్వారా విశ్లేషించ గలిగే సామర్థ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. అభ్యర్థులు మీ బయోడేటాను 15 రోజులలో psshr.recruit@gmail.com కు పంపగలరు.
- చిన్మయి లేడీస్ టైలరింగ్ వర్క్స్ A.T. అగ్రహారం 12వ లైను, మెయిన్‌రోడ్, మా షాపు నందు వుండి పనిచేయుటకు అనుభవం కలిగిన స్త్రీ అభ్యర్థులు కావలెను. 9704772781, 9848114526
- గుంటూరు VR ఏజెన్సీస్ లేడీ టెలికాలర్స్ కావలెను. 10 నుండి డిగ్రీ. జీతం: 7000 నుండి 15000 టైం.9.30 నుండి 5.30 సం॥ 9014663417
- Vedam Old Age Home Guntur వంట చేయుటకు వంట మనిషి కావలెను. వృద్ధులకు సేవ చేయుటకు వర్కర్స్ కావలెను. 7780791297, 6302483842
- ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు యువతీ యువకులు (స్త్రీ/పు) కావలెను. జీతం:10000-25000, అర్హత: 7th-10th, P/F. Cont: 9908686363
- సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. మమత మెడికల్స్, గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద గుంటూరు. సంప్ర॥ 0863-2224688, 9885182923
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926
- Wanted B-pharmacy or D-pharmacy candidates to Work in a pharmacy in Guntur city.PCI Certificate Registration mandatory. Conatact: 63009 75241
- వేజండ్ల, నారాకోడూరు, పేట్లేరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ: 13000- 15000/- PF,ESI కలదు. 12గం॥ డ్యూటీ. 6302252056, 7286909727
- తెనాలిలోగల (అమెజాన్ లాజిస్టిక్స్) నందు పని చేయుటకు టూ వీలర్ కలిగిన డెలివరి బాయ్స్ కావలెను. జీతం+కమిషన్ 15-30 వేలు సంప్ర॥ 7386214432, 9032818256
- గుంటూరు ప్రభాత సిందూరి దివ్యాంగుల పాఠశాలలో పనిచేయుటకు వింగర్ వాన్ డ్రైవర్ వర్కర్స్ కావలెను. సంప్ర॥ 9392227337
- ఉచితంగా కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ ఎలక్ట్రీషన్ & బ్రాడ్‌బ్యాండ్ టెక్నీషియన్ కోర్సును నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత వసతి+భోజనం. వ:18-35సం॥, గుంటూరు. 9133444985/ 89
- గుంటూరు నగరంలోని రిలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీకు చెందిన మహిళ బ్రాంచ్‌లో వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Q:Any Degree, Age: 30-40y, S: 12k+ Inc 7500 PM. 9348366867, 8639088896
- రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 6301053500, 92814 52828
- విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. 91771 77244
- చిలకలూరిపేట, నర్సరావుపేట మునిసిపాలిటి (Clap programme) నందు చెత్త సేకరణ ఆటోలను పర్యవేక్షించేందుకు సూపర్‌వైజర్స్ & ఆటోడ్రైవర్లు కావలెను. 89779 37517, 8978 111 397
- గుంటూరు సిటీలో అనుభవం గల సెక్యూరిటీ గార్డులు & హౌస్ కీపింగ్ వారు (M/F) కావలెను Age: 50 సం.లోపు. ఆసక్తి గల వారు సంప్ర 8008 545 666, 751 9999 555
- డ్రైవర్ కావలెను. చీరాలలోని హిమాలయ మార్చురీ బాక్స్ సప్లయిర్స్ సంస్థ నందు పనిచేయుటకు డ్రైవర్ కావలెను. చీరాల లోకల్ వారికి మాత్రమే. సంప్ర॥ 92462 77100

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.